మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 2.5.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 327 || వెల (Price) రూ.6.50 | పంచమి

శుక్రవారం, సూర్యోదయం: 5-50, సూర్యాస్తమయం: 6-37. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం శుక్ల పక్షం తిథి: పంచమి ఉదయం 9-14 వరకు, తదుపరి షష్ఠి. నక్షత్రం: ఆరుద్ర పగలు 1-03 వరకు. వర్జ్యం: రాత్రి 12-47 నుంచి రాత్రి 2-21 వరకు. రాహుకాలం: ఉదయం 10-37 నుంచి పగలు 12-13 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-23 నుంచి ఉదయం 9-14 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-38 నుంచి పగలు 1-29 వరకు. అమృతకాలం: లేదు. ఆదిశంకరాచార్యుల జయంతి, రామానుజాచార్య జయంతి.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline




## పాక్‌లో సైనిక తిరుగుబాటు?

- ఆర్మీ-ఐఎస్ఐ చేతికి అధికారం!
- డమ్మీగా మారిన ప్రధాని షెహబాజ్
- జాతీయ భద్రతా సలహాదారుగా ఐఎస్ఐ చీఫ్ అసిమ్ మాలిక్
- మునీర్‌తో కలిసి చక్రం తిప్పుతున్న జనరల్

› 7

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..







# పేదోళ్ల ఇండ్లు ఢమాల్..

# పెద్దోళ్లకు సలామ్!

సామాన్యులపైనే సర్కారు ప్రతాపం

పెద్దోళ్ల జోలికి వెళ్లేందుకే జంకుతున్న ప్రభుత్వం, అధికార యంత్రాంగం

ఈ ఫొటో చూడండి! ఇది రాజేందర్‌నగర్ నియోజకవర్గం కొత్వాల్‌గూడ పరిధిలోని భూమి. ఒకటీ అరా కాదు!! ఏకంగా 52 ఎకరాలు. ఇది ప్రభుత్వ భూమే. కానీ, బడాబాబులు ఆక్రమించారు. డాక్యుమెంట్లు చూపి న్యాయస్థానాలను ఆశ్రయించారు. కోర్టులో కేసు ఉండగానే భూములు చేతులు మారాయి. కోట్లాది రూపాయల లావాదేవీలూ జరిగాయి. ఫంక్షన్‌హాళ్లు, ఇతరత్రా నిర్మాణాలు వెలిశాయి. ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా కోర్టు.. ఈ 52 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని, ప్రైవేటు వ్యక్తులది కాదని నిరుడు డిసెంబర్‌లో తీర్పు చెప్పింది. ఆ వెంటనే 'కేసు గెలిచాం.. భూమిని కాపాడేందుకు చర్యలు తీసుకోండి!' అంటూ ప్రభుత్వ న్యాయవాది రెవెన్యూ అధికారులకు లేఖ రాశారు. అనంతరం నెల క్రితం కోర్టు తీర్పు కాపీ కూడా అధికారులకు చేరింది.

కానీ, ఆ భూమి వంక అధికారులు కన్నెత్తి చూసిన దాఖలాల్లేవు. కేవలం ఒక బోర్డు మాత్రమే అది కూడా నిర్మాణదారులకు ఇబ్బంది కలగకుండా ఒక పక్కగా పాతేసి చేతులు దులుపుకొన్నారు. 'ఆ భూమిని స్వాధీనం చేసుకోరా?' అని 'నమస్తే తెలంగాణ' ప్రశ్నిస్తే.. ప్రతి ఒక్క అధికారి చెప్పే సమాధానం ఒక్కటే 'ఉన్నతాధికారిని అడగండి' అని!

ఈ ఫొటోలోని చిన్న ఇల్లు కూడా అదే నియోజకవర్గంలోనిది. వట్టినాగులపల్లి 132 సర్వే నెంబర్‌లోనిదీ భూమి. ఓ నిరుపేద కుటుంబం మోసపోయి కొనుగోలు చేసిన 60 చదరపు గజాల స్థలంలో నిర్మించుకున్న రేకుల షెడ్డు. కానీ పెద్దల ఆక్రమణలపై చర్యలు తీసుకోని అధికారులు ఈ చిన్నగదిని మాత్రం కూల్చి.. ఆ నిరుపేదకు నిలువ నీడ లేకుండా చేశారు. ఈ పేదల కొంపలపైకి బుల్డోజర్ పోవడమేమిటి? ఆ పెద్దోళ్లకు కనీసం నోటీసులు ఇవ్వడానికీ అధికారులు చేతులు రాకపోవడమేమిటి?

- కొత్వాల్‌గూడలో 52 ఎకరాలను ప్రభుత్వ భూమిగా నిర్ధారించిన కోర్టు
- తీర్పు కాపీ అందినా రూ.250 కోట్ల భూమి స్వాధీనానికి సర్కారు వెనుకంజ
- ప్రైవేటు వ్యక్తులకు ఇబ్బంది లేకుండా కేవలం బోర్డు ఏర్పాటుతో సరి

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి/ మణికొండ, మే 1 (నమస్తే తెలంగాణ): రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని వట్టినాగులపల్లి సర్వే నంబరు 132 ప్రభుత్వ భూమిలో దశాబ్దాల క్రితం నిరుపేదలకు ఒక్కొక్కరికి 60 గజాల మేర పట్టాలు ఇచ్చారు. అది పోను మిగిలిన భూమిపై కొంతమంది రాజకీయ నాయకులు కన్నేశారు. ఎంతోకొంత ఇస్తే ఇల్లు కట్టుకునేందుకు సహకరిస్తామంటే, ఒక నిరుపేద కుటుంబం.. సొంతనీడ దొరుకుతుందన్న ఆశతో.. కూలి పని చేయగా వచ్చిన సొమ్ములోనే కొంత మిగుల్చుకొని, బంగారం అమ్మి 60 గజాల్లో చిన్న గది నిర్మించుకొని జీవిస్తున్నది. రాజకీయ నాయకులు విక్రయించి, డబ్బులు తీసుకున్నప్పుడు గానీ, ఆ చిన్న గది నిర్మాణం జరుగుతున్నప్పుడు గాని అధికారులెవరూ ఆ వైపు కన్నెత్తి చూడరు. కానీ, ప్రభుత్వ పెద్దలు 'చెరువులు, ప్రభుత్వ భూములు › 2వ పేజీలో

# 'పంచాయతీ' మళ్లీ మొదటికి!

కేంద్రం ప్రకటనతో ఎన్నికలపై సందిగ్ధత

42శాతం రిజర్వేషన్ల పెంపు అనుమానమే

రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు సహా ఇతర స్థానిక సంస్థల ఎన్నికల కథ మళ్లీ మొదటికే వచ్చింది. రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారు హడావుడిగా, అనాలోచిత నిర్ణయాలతో ఇప్పటివరకు బీసీలకు అమలవుతున్న రిజర్వేషన్లకే ఎసరు వచ్చింది. అందుకు కేంద్ర ప్రభుత్వం తాజా ప్రకటనే సాక్ష్యం. కులగణన అంశం తమదేనని, రాష్ట్రాలు నిర్వహించిన కొన్ని సర్వేలకు పారదర్శకత, సాధికారత ఉండబోదని కేంద్ర ప్రభుత్వం తాజాగా తేల్చిచెప్పింది. కాంగ్రెస్ సర్కారు తనకు అధికారం లేకపోయినా తెలంగాణలో ఇష్టారీతిన, తప్పులతడకగా ఇంటింటి సర్వేను నిర్వహించడమే కాకుండా, ఆ అసంబద్ధమైన గణాంకాలనే ప్రామాణికంగా బీసీ రిజర్వేషన్ల బిల్లును తీసుకొచ్చింది. ఇప్పుడు కులగణనే చెల్లబోదని కేంద్రం చెప్పడంతో ఆ బిల్లులను కేంద్రం ఆమోదించడం అసాధ్యమని తేలింది.

- స్థానిక ఎన్నికల నిర్వహణ ప్రశ్నార్థకం
- గతంలో మాదిరిగా నిర్వహణే మార్గం
- అదే జరిగితే హామీకి కాంగ్రెస్ మంగళం
- స్థానిక ఎన్నికలపై రేవంత్ దాటవేత
- 42% కోటా అమలుపై స్పందించని సీఎం



హైదరాబాద్, మే 1 (నమస్తే తెలంగాణ): స్థానిక సంస్థల్లో కేవలం ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే రాజ్యాంగపరమైన రిజర్వేషన్లు ఉన్నాయి. బీసీలకు ఆ విధమైన రిజర్వేషన్లు లేవు. ఇప్పటివరకు కేవలం ఆర్టికల్స్ 243-డీ(6), 243-టీ(6) ప్రకారం మాత్రమే రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఇష్టానుసారం రిజర్వేషన్లను కల్పిస్తూ వస్తున్నాయి. గతంలో లాటరీ పద్ధతిలో, ర్యాండమ్‌గా ఎంపిక చేసే తదితర అశాస్త్రీయమైన పద్ధతుల్లో బీసీలకు రిజర్వేషన్లను కల్పిస్తూ వస్తుండగా ప్రతిసారీ వాటిపై న్యాయవివాదాలు తలెత్తడం పరిపాటిగా మారింది. ఓబీసీలకు అమలు చేస్తున్న రిజర్వేషన్లపై కర్ణాటకకు చెందిన కే కృష్ణమూర్తి, మహారాష్ట్రకు చెందిన వికాస్‌రావు గవాళి కేసులో సుప్రీంకోర్టు పలు స్పష్టమైన ఆదేశాలను, ట్రిపుల్ టీ పేరిట పలు మార్గదర్శకాలను జారీ చేసింది. అందులో మొదటిది ప్రతీ స్థానిక సంస్థల్లో ఓబీసీ రిజర్వేషన్ల అమలు, ఫలితాలపై అధ్యయనం చేసేందుకు పూర్తిస్థాయి రాజ్యాంగబద్ధమైన, డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలి.

రెండవది జనాభా నిష్పత్తికి అనుగుణంగా రిజర్వేషన్లను స్థిరీకరించాలి. మూడవది రిజర్వేషన్లు కూడా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ కలిపి మొత్తంగా 50% మేరకు మించవద్దు. వాటినే ట్రిపుల్ టీ అంటారు. ఆ మార్గదర్శకాలు పాటించని ఏ రాష్ట్రంలో కూడా స్థానికసంస్థల ఎన్నికల్లో ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయకూడదని సుప్రీంకోర్టు స్పష్టంగా తేల్చిచెప్పింది. ఆ నిబంధనలను పాటించని గుజరాత్, › 2వ పేజీలో

## కేంద్రంతో కలిసి పనిచేస్తం

- కేంద్ర ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తం
- జనగణనతోపాటు కులగణనను స్వాగతిస్తం
- ఏడాదిలోపు కులగణనను పూర్తిచేయాలి
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

› 6



## 42వ సారి ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ భేటీకి హాజరు!



# ఆక్రందన పట్టకుండా ఆరోపణలా?

- మా వెనుక ఏ రాజకీయ పార్టీ లేదు
- ఎవరో ప్రేరేపించారనడం శుద్ధ అబద్ధం
- ఇప్పటికిప్పుడు సమ్మె నోటీస్ ఇవ్వలె..
- 7 నెలలుగా మంత్రుల చుట్టూ తిరిగాం
- సర్కార్ చర్చలకు పిలిస్తే తప్పక వస్తాం
- సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై ఆర్టీసీ జేఏసీ

హైదరాబాద్, మే 1 (నమస్తే తెలంగాణ): ఎవరో ప్రేరేపిస్తేనో, ఏవో రాజకీయ పార్టీలు ఉసిగొల్పితేనే తాము ఉద్యమాలు చేస్తున్నామంటూ సీఎం రేవంత్‌రెడ్డి ఆక్షేపించడం బాధాకరమని ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ పేర్కొన్నది. గురువారం మేడే సందర్భంగా ఆర్టీసీ సమ్మెపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలపై జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, నేతలు ఒక ప్రకటన విడుదల చేశారు. 'మా వెనుక ఎవరూ లేరు. మేము కేవలం మా ఆర్టీసీ కార్మికుల ఆక్రందనలను చూసి, నిత్యం వారు అనుభవిస్తున్న ఇబ్బందులను చూసి, డిపోలలో అధికారుల వేధింపులు, అధిక పనిభారాలు మోయలేక అనారోగ్యాలతో చనిపోతున్న కార్మికులను చూసి, అన్ని సమస్యల పరిష్కారం కోసం సమ్మె నోటీసు ఇచ్చాం' అని ముఖ్యమంత్రికి స్పష్టత ఇచ్చారు. ఇప్పటికిప్పుడు ఆలోచన › 2వ పేజీలో

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేదు!

రోజువారీ ఖర్చులకు నెలవారీ అప్పులు చేస్తున్నం


- చెప్పకోవడానికి నాకేమీ నామోషీ లేదు
- చేతనైన కాడికి ఉద్యోగులకు సహకరిస్తాం
- ఆర్టీసీ కార్మికులు సమ్మె యోచనను వీడాలి
- కార్మికులు పంతాలు, పట్టింపులకు వెళ్లొద్దు
- మేడే వేడుకల్లో కార్మికులతో సీఎం రేవంత్



హైదరాబాద్, మే 1 (నమస్తే తెలంగాణ): గత 15 నెలలుగా ప్రభుత్వం రోజువారీ ఖర్చుల కోసం నెలవారీ అప్పులు చేయాల్సి వస్తున్నది. అందుకే నామోషీ పడకుండా ఉన్నది ఉన్నట్టు మీ ముందు ఉంచుతున్నా, ప్రభుత్వం చేతనైన కాడికి చేస్తది.. ఆర్టీసీ కార్మికులు ఈ వాస్తవాన్ని గుర్తించి సమ్మె యోచనను వీడాలి. పంతాలు, పట్టింపులకు వెళ్లవద్దు.. అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆర్టీసీ కార్మికులను విజ్ఞప్తిచేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేదని ఒప్పుకున్నారు. మేడే సందర్భంగా గురువారం హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తెలంగాణ కనీస వేతన సలహామండలి చైర్మన్ జనక్‌ప్రసాద్, › 6వ పేజీలో

## అందాల పోటీలకు రూ.200 కోట్లు?

- భారీగా ఖర్చుకు సిద్ధమైన రాష్ట్ర ప్రభుత్వం
- సర్కారు, జీహెచ్‌ఎంసీ భరించేలా ప్లాన్ › 6
- పది ప్రాంతాల్లో వేదికల ఎంపిక, ఏర్పాట్లు
- అంత ఖర్చు లేదని చెప్పుకొస్తున్న సర్కారు
- పెట్టుబడుల కోసమే పోటీలంటూ సమర్థన






## కేటీఆర్‌కు మరో ప్రతిష్ఠాత్మక ఆహ్వానం

› 2

- ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరం ఆధ్వర్యంలో జూన్ 20, 21 తేదీల్లో సమావేశాలు
- దేశ ప్రగతిని వివరించనున్న కేటీఆర్

## 15 రకాల క్యాన్సర్లకు ఒకే వ్యాక్సిన్!

- చికిత్స సమయాన్ని 15 నిమిషాలకు తగ్గించే ఇంజెక్షన్
- వచ్చే నెలలో ఇంగ్లండ్‌లో పేషెంట్లకు అందుబాటులోకి

› 7

# దగా కాంగ్రెస్.. వంచనా శిల్పం




Harish Rao Thanneeru @BRSHarish

పాలన చేతగాదు, సమాధానం చెప్పే దమ్ములేదు, కానీ దుష్ప్రచారంలో నంబర్ వన్ కాంగ్రెస్. @INCTelangana ఐటీసెల్ ద్వారా చేస్తున్న ఇలాంటి వికృత చేష్టలు దివాలాకోరు, దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. ఇలాంటి చిల్లర చేష్టలు మానుకోకపోతే, చట్టపరమైన చర్యలకు ఉపక్రమిస్తమని హెచ్చరిస్తున్నాం.

- హరీశ్‌రావు

- ప్రజల్ని గందరగోళ పర్చేందుకు మకిలి చేష్టలు
- అందుకోసం 'పెద్దల' కనుసన్నల్లో టీమ్

హైదరాబాద్, మే 1 (నమస్తే తెలంగాణ): మాయదారి కాంగ్రెస్ మోసకారి వేషాలకు అడ్డూ అదుపూ లేకుండా పోతున్నది. బీఆర్‌ఎస్‌ను రాజకీయ రణక్షేత్రంలో ఎదుర్కొనలేని కాంగ్రెస్ పార్టీ దగాకోరు ఎత్తుగడలకు దిగుతున్నది. సోషల్ మీడియాను అడ్డంపెట్టుకొని వికృత క్రీడకు పాల్పడుతున్నది. బీఆర్‌ఎస్‌ను ప్రజాక్షేత్రంలో రాజకీయంగా నేరుగా ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేక కాంగ్రెస్ పార్టీ వదంతులను వ్యాప్తి చేయడమనే వంచనాశిల్పానికి దిగుతున్నది. అధికారంలోకి రావడం కోసం ఎన్నికల ముందు ప్రజలను నమ్మించేందుకు ఎటువంటి కుయుక్తులు పన్నిందో కాంగ్రెస్ అంతకు వెయ్యిరెట్లు ఇప్పుడు కుతంత్రాలకు దిగుతున్నది. ఇందులో భాగంగా బీఆర్‌ఎస్‌ను బలహీనపర్చేందుకు, ప్రజల్లో అయోమయం సృష్టించేందుకు కాంగ్రెస్ పన్నని పన్నాగం లేదు.. చేయని కుట్రలేదు. తాజాగా అది మాజీ మంత్రి, క్రమశిక్షణ కలిగిన బీఆర్‌ఎస్ సైనికుడు, సీనియర్ నేత అయిన హరీశ్‌రావుపై సోషల్ మీడియాలో కథనాలు వండివార్చింది. హరీశ్ అసంతృప్తితో ఉన్నట్టు, వేరే › 3వ పేజీలో



# కటిక పేదరికంలో ఉన్నాం

- దండం పెడతాం..మాకు ఇల్లు ఇవ్వండి
- నర్సింహులపేటలో ఓ కుటుంబం వేడుకోలు

నర్సింహులపేట, మే 1 : 'కటిక పేదరికంలో ఉన్నాం.. దండం పెడతాం..మాకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వండి' అంటూ మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం నర్సింహపురం బంజరకు చెందిన బూడిగె లక్ష్మినారాయణ- ఉపేంద్ర దంపతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. 'కొద్దిపాటి ఇంటిస్థలం తప్ప వ్యవసాయ భూములు, ఇతర ఆస్తిపాస్తులు లేవు. ఉన్న స్థలంలో ఇనుపరేకులు వేసుకొని భయం భయంగా కాలం వెల్లదీస్తున్నాం. రోజూ కూలీ చేస్తే తప్ప కుటుంబం గడవదు.. మాలాంటి వారికి కాకుండా ఇంకెవ్వరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తారు? ఇండ్లన్నీ కాంగ్రెసోళ్లకే ఇస్తే మాలాంటి వారి పరిస్థితి ఏమిటి! ఒక్కసారి అధికారులు వచ్చి మా ఇల్లు చూడండి. దండం పెట్టి అడుగుతున్నాం.. మాకు ఇల్లు ఇవ్వండి' అని వేడుకున్నారు.

# గ్రూప్-1.. గూడుపుఠాణి



- పరీక్షల్లో అడుగడుగునా అవకతవకలే.. హాల్‌టికెట్ ఎందుకు మార్చారు?
- ఆ 2 కేంద్రాల్లోనే 9.53% మంది అర్హత సాధించడమేంటి?.. హైకోర్టులో వాదన

హైదరాబాద్, మే 1 (నమస్తే తెలంగాణ): గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష పత్రాల మూల్యాంకనంలో అవకతకవలు జరిగాయంటూ హైకోర్టులో దాఖలైన 4 పిటిషన్లపై జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు గురువారం విచారణ కొనసాగించారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది రచనారెడ్డి వాదనలు వినిపిస్తూ.. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల నిర్వహణ లోపభూయిష్టంగా జరిగిందని, ఎంపిక చేసిన కొందరు అభ్యర్థులతో పథకం ప్రకారం 2 కేంద్రాల్లో పరీక్షలు రాయించారని పేర్కొన్నారు. ఆ 2 కేంద్రాల్లో పరీక్షలు రాసిన 563 మంది అభ్యర్థుల్లో ఏకంగా దాదాపు 10% మంది అర్హత సాధించారని తెలిపారు. హైదరాబాద్ కోఠి మహిళా కాలేజీలోని 18వ పరీక్షా కేంద్రంలో 5.41% మంది, అదే కళాశాలలోని 19వ పరీక్షా కేంద్రంలో 4.12% మంది అర్హత సాధించడం దిగ్భ్రాంతి కలిగిస్తున్నదని అన్నారు. ఒకే పరీక్షా కేంద్రంలో 4% మందికిపైగా అభ్యర్థులు, అదీ మహిళలు అర్హత సాధించడం గర్వకారణమని టీజీపీఎస్సీ చెప్తున్నదని ఆమె గుర్తు చేస్తూ.. ఇతర మహిళా కాలేజీల్లోని కేంద్రాల్లో పరీక్ష రాసిన అభ్యర్థులు పెద్దగా అర్హత సాధించకపోవడం, దాదాపు 40 ఇతర పరీక్షా కేంద్రాల్లో కనీసం ఒక్క అభ్యర్థి కూడా అర్హత సాధించకపోవడంపై టీజీపీఎస్సీ ఏం చెప్తుందని › 2వ పేజీలో

# 'ఇందిరమ్మ' లొల్లిపై.. ఇంటెలిజెన్స్ నిఘా!

- గ్రామాల్లో వాట్సాప్ గ్రూపుల్లోని రచ్చంతా చేరవేత › 5
- ఆవేశంతో పోస్టులు పెట్టేవారికి ఫోన్ల ద్వారా వార్నింగ్
- పోస్టులు డిలీట్ చేయాలని ఆదేశాలిస్తున్న సిబ్బంది
- కలెక్టరేట్‌లో ఫిర్యాదులు చేసుకోవాలని సూచనలు


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN

Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹ 64 | 125 | 213 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 147 | 243 |

Conditions Apply.

Issued in the interest of consumers